మార్చి 3, 4, 5 తేదీల్లో 'పల్స్ పోలియో'

■ డీఎంహెచ్‌వో చందూనాయక్
■ వైద్యసిబ్బందికి ఒక్కరోజు శిక్షణ

మెదక్, ఫిబ్రవరి 10 (నమస్తే తెలంగాణ): జిల్లాలో మార్చి 3, 4, 5 తేదీల్లో నిర్వహించనున్న పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని డీఎంహెచ్‌వో డాక్టర్ చందూనాయక్ తెలిపారు. శనివారం కలెక్టరేట్‌లోని మీటింగ్ హాల్‌లో జిల్లాలోని వైద్యాధికారులు, సూపర్‌వైజర్లకు పల్స్ పోలియో కార్యక్రమంపై శిక్షణ నిర్వహించారు. కార్యక్రమంలో రాష్ట్ర సర్వేలెన్స్ మెడికల్ ఆఫీసర్ మురారి రాజేంద్రప్రసాద్, డాక్టర్ విజయనిర్మల, వ్యాధి నిరోధక టీకాల జిల్లా అధికారి మాధురి, ఉప వైద్య ఆరోగ్యశాఖ అధికారులు డాక్టర్ అనిలా, అరుణశ్రీ, పీహెచ్‌సీ వైద్యాధికారులు, సూపర్‌వైజర్లు ఉన్నారు. అనంతరం 2024 క్యాలెండర్‌ను ఆవిష్కరించారు.

డీఎంఆర్‌ఎం పరిశ్రమల్లో భద్రతా ఏర్పాట్లను పరిశీలిస్తున్న అధికారులు

పరిశ్రమల్లో సేఫ్టీ ఏర్పాట్లు చేసుకోవాలి

■ ప్రమాదాల నివారణకు జాగ్రత్తలు తీసుకోవాలి
■ ఎన్‌డీఆర్‌ఎఫ్ (విజయవాడ) అదనపు కమాండర్ మన్మోహన్

వెల్దుర్తి, ఫిబ్రవరి 10: పరిశ్రమల్లో ప్రమాదాల నివారణకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఎన్‌డీఆర్‌ఎఫ్ (విజయవాడ) పదో బెటాలియన్ అదనపు కమాండర్ మన్మోహన్ సూచించారు. మాసాయిపేట మండలం రామంతాపూర్ శివారులోని డీఎంఆర్‌ఎం కెమికల్ పరిశ్రమలో భద్రత, ప్రమాదాల నివారణ చర్యలపై ప్రత్యేక డ్రైవ్ చేపట్టారు. జిల్లా పరిశ్రమలశాఖ ఏర్పాటు చేసిన డ్రైవ్‌లో తూప్రాన్ ఆర్డీవో జయచంద్రారెడ్డి, డీఎస్పీ యాదగిరి రెడ్డి, పరిశ్రమల జిల్లా మేనేజర్ కృష్ణమూర్తి, పరిశ్రమల ఇన్‌స్పెక్టర్ మీనాకుమార్, తహసీల్దార్ జ్ఞానజ్యోతి, ఆర్ఐ ధన్‌సింగ్ ఉన్నారు.

ఈవీఎంల ఎఫ్ఎల్‌సీ పరిశీలన

ఎఫ్ఎల్‌సీని పరిశీలిస్తున్న ప్రత్యేక పరిశీలకులు, డిప్యూటీ సెక్రటరీ సీఈవో మురళీ మోహన్

మెదక్, ఫిబ్రవరి 10 (నమస్తే తెలంగాణ): పార్లమెంటు ఎన్నికల నిర్వహణలో భాగంగా ఎఫ్ఎల్‌సీని ప్రత్యేక పరిశీలకుడు, డిప్యూటీ సెక్రటరీ సీఈవో మురళీమోహన్ శనివారం పరిశీలించారు. అనంతరం రికార్డులు, ఈవీఎంలు, సీయూ, బీయూ, వీవీ ప్యాట్లను పరిశీలించి, సమస్యల పరిష్కారాలను ప్రత్యేక ఇంజినీర్లను అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట అదనపు కలెక్టర్ రమేశ్, మెదక్ ఆర్డీవో అంబదాసు రాజేశ్వర్, జిల్లా సైన్స్ అధికారి రాజిరెడ్డి, ఎలక్షన్ సూపరింటెండెంట్ హర్దీప్ సింగ్, తహసీల్దార్ శ్రీనివాస్ ఉన్నారు.

ప్రణాళికాబద్ధంగా చదివితేనే భవిష్యత్

నర్సాపూర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మాట్లాడుతున్న ప్రిన్సిపాల్ రవీందర్

నర్సాపూర్, ఫిబ్రవరి 10 : విద్యార్థులు ప్రణాళికాబద్ధంగా చదివితే ఉజ్వల భవిష్యత్ ఉంటుందని ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ రవీందర్ అన్నారు. నర్సాపూర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల వార్షికోత్సవం శనివారం జరిగింది. విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలను ప్రదర్శించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ పరీక్షలు సమీపిస్తున్నందున విద్యార్థులు చదువుపై దృష్టి పెట్టి పరీక్షలకు సిద్ధం కావాలన్నారు.

బాధిత కుటుంబాలకు ఎమ్మెల్యే పరామర్శ

కర్నాల్‌పల్లిలో లక్ష్మణ్‌ను పరామర్శిస్తున్న దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్‌రెడ్డి

చేగుంట, ఫిబ్రవరి10 : ఇటీవల రోడ్డు ప్రమాదంలో తీవ్ర గాయాలైన చిన్నశివునూర్ గ్రామానికి చెందిన బోళ్ల లక్ష్మణ్‌ను దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్‌రెడ్డి శనివారం పరామర్శించారు. అనంతరం చేగుంట, దౌల్తాబాద్ డబుల్ రోడ్డు బీటీ నిర్మాణ పనులను పరిశీలించారు. ఎమ్మెల్యేతో జడ్పీటీసీ శ్రీనివాస్, సర్పంచ్ శ్రీనివాస్, సొసైటీ చైర్మన్ కొండల్ రెడ్డి, నాయకులు రాములుగౌడ్, పట్నం తానీషా, రాజ్‌గోపాల్, లచ్చయ్య, అశోక్‌రెడ్డి, సాయి, శ్రీకాంత్, సిద్దిరెడ్డి, సంతోష్‌కుమార్, తుమ్మ యాదగిరి తదితరులున్నారు.

చేగుంట లయన్స్ క్లబ్‌కు అవార్డులు

గజ్వేల్‌లో అవార్డులు అందుకున్న చేగుంట లయన్స్ క్లబ్ సభ్యులు

చేగుంట, ఫిబ్రవరి 10 : చేగుంట లయన్స్ క్లబ్‌కు 11 ఉత్తమ సేవా అవార్డులు వరించాయి. శనివారం గజ్వేల్‌లోని ప్రజ్ఞా గార్డెన్‌లో లయన్స్‌క్లబ్ ఇంటర్నేషనల్ 320 కార్యక్రమంలో రీజియన్ ఎక్సలెన్స్ ఐదు కాన్ఫరెన్స్, ఆరు సేవా అవార్డులు అందుకున్నారు. ఉత్తమ సేవా కార్యక్రమాలు చేసిన డిస్ట్రిక్ చైర్మన్ ధావ్య లింగమూర్తి, ఇంటర్నేషనల్ డైరెక్టర్ గట్టామనేని బాబురావు, రీజియన్ చైర్‌పర్సన్ రాధాకృష్ణ అవార్డులను అందుకున్నారు.

చేగుంటలో ఐపీఎల్ క్రికెట్ టోర్నీ

చేగుంటలో ఐపీఎల్ క్రికెట్ టోర్నీ పోటీలను శనివారం బీఆర్ఎస్ నాయకుడు రంగయ్యగారి రాజిరెడ్డితో పాటు పీఏసీఎస్ డైరెక్టర్ రఘురాములు ప్రారంభించారు. - చేగుంట, ఫిబ్రవరి 10

టీఎన్జీవో భవన్‌లో విద్యార్థినిలకు పరీక్ష ప్యాడ్లు అందజేస్తున్న కలెక్టర్ రాజర్షిషా

మెదక్ మున్సిపాలిటీ: టీఎన్జీవో భవన్‌లో మాట్లాడుతున్న కలెక్టర్ రాజర్షిషా

విద్యార్థులు పరీక్షల ఫీవర్ వీడాలి

■ ప్రభుత్వ విద్యాలయాల్లో ల్యాబ్, కంప్యూటర్ సౌకర్యాలు
■ కలెక్టర్ రాజర్షిషా
■ జిల్లావ్యాప్తంగా 'సైన్స్ డే'
■ విద్యార్థులకు ప్రతిభా పోటీలు
■ వందశాతం ఉత్తీర్ణత సాధించాలి
■ జిల్లా విద్యాధికారి రాధాకిషన్
■ మంగళ పల్లి పాఠశాల సందర్శన

మెదక్ మున్సిపాలిటీ/ వెల్దుర్తి/ కొల్చారం/ చిలిపిచెడ్/ పాపన్నపేట, ఫిబ్రవరి 10 : విద్యార్థులు పరీక్షల భయం వీడాలని, ఇష్టంతో చదవాలని, ఒత్తిడికి గురికావద్దని కలెక్టర్ రాజర్షిషా సూచించారు. శనివారం జిల్లాకేంద్రంలోని టీఎన్జీవో భవన్‌లో వెనుకబడిన తరగతులు అభివృద్ధిశాఖ ఆధ్వర్యంలో జిల్లాలోని 22 వసతిగృహాల విద్యార్థులకు ప్రేరణా తరగతులు నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ భవిష్యత్‌పై మంచి ప్రేరణ కలిగి ఉండాలన్నారు. పదో తరగతి ఫలితాల్లో మెదక్ జిల్లాను రాష్ట్రంలోనే ప్రథమ స్థానంలో ఉంచాలన్నారు. ఉన్నత చదువులపై విద్యార్థులకు ఉపాధ్యాయులు ప్రేరణ కల్పించాలన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులు, అన్ని రకాల పుస్తకాలు, స్టడీ మెటీరియల్‌తోపాటు క్రమం తప్పకుండా స్నాక్స్ ఆందజేస్తున్నారన్నారు. వసతిగృహాల విద్యార్థుల కోసం ప్రత్యేక స్టడీ అవర్స్, ట్యూటర్స్‌ను నియమించి, తరగతులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. టీవీ, సెల్‌ఫోన్, సోషల్ మీడియాకు దూరంగా ఉండాలన్నారు. జిల్లాలోని 22 బీసీ వసతి గృహాల్లో 222 మంది విద్యార్థులు పదో తరగతి పరీక్షలకు సిద్ధంగా ఉన్నారన్నారు. విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు, పెన్నులు అందజేశారు. కార్యక్రమంలో అదనపు బీసీ సంక్షేమ అధికారి నాగరాజుగౌడ్, టీఎన్జీవో జిల్లా అధ్యక్షుడు నరేందర్, హాస్టల్ వార్డెన్లు పాల్గొన్నారు.

'పది' జీవితానికి తొలిమెట్టు

పదో తరగతి ప్రతి విద్యార్థి జీవితానికి తొలిమెట్టు అని డీఈవో రాధాకిషన్ అన్నారు. వెల్దుర్తి మండలంలోని మంగళపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలను డీఈవో సందర్శించారు. ఈ సందర్భంగా పదో తరగతి విద్యార్థులకు నిర్వహిస్తున్న ప్రాక్టీస్ పరీక్షను పరిశీలించారు. పదిలో ఉత్తమ ఫలితాల సాధనకు తీసుకుంటున్న చర్యలు, ప్రత్యేక తరగతులు, ఉదయం, సాయంత్రం వేళల్లో నిర్వహిస్తున్న స్టడీ అవర్స్‌పై హెచ్ఎం మెహర్‌బేగం, ఉపాధ్యాయుడు రామాగౌడ్‌ను అడిగి తెలుసుకున్నారు. పది విద్యార్థులతో మాట్లాడుతూ విద్యారికి పదో తరగతి అనంతరం భవిష్యత్‌ను తీర్చిదిద్దుకునేందుకు బాటలు వేసే సమయం ప్రారంభం అవుతుందన్నారు. ప్రతి విద్యార్థి మంచి ఉత్తీర్ణత సాధించి, లక్ష్యాల వైపు సాగాలని కోరారు.

బహుమతులు అందజేత

జాతీయ సైన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకుని మాసాయిపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు చిత్రలేఖనం, కవిత్వం, ఉపన్యాసం, పాటల పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో ఉత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులను జిల్లా స్థాయి పోటీలకు ఎంపిక చేసినట్లు టీచర్ రాజేశ్వరశర్మ తెలిపారు.

వైజ్ఞానిక వైఖరి ఉండాలి

కొల్చారం జడ్పీహెచ్ఎస్‌లో మండల పరిధిలోని ప్రాథమిక, ఉన్నత పాఠశాలల విద్యార్థులకు పకృత్వం, పెయింటింగ్, పాటలు, కవిత్వం అంశాల్లో పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఈవో నీలకంఠం మాట్లాడుతూ.. విద్యార్థులు చిన్నప్పటి నుంచే వైజ్ఞానిక వైఖరి అలవర్చుకుని, సామాజిక దృక్పథంతో సాగుతూ మేధావులుగా, శాస్త్రవేత్తలుగా ఎదగాలన్నారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు శ్రీధర్, నోడల్ అధికారి సత్యనారాయణ, వరిగుంతం ఉన్నత పాఠశాల హెచ్ఎం జగదీశ్వర్, సీఆర్పీలు, సిబ్బంది పాల్గొన్నారు.

కొల్చారం ఉన్నత పాఠశాల విద్యార్థులతో ఎంఈవో నీలకంఠం, ఉపాధ్యాయులు

శాస్త్రీయంగా ఆలోచించాలి

చిలిపిచెడ్ మండల పరిధిలోని చిలిపిచెడ్, చండూర్, చిట్కుల్, గౌతాపూర్, సోమక్కపేట, ఫైజాబాద్ ఉన్నత పాఠశాలల్లో జాతీయ సైన్స్ దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా మండలస్థాయిలో నిర్వహించిన ప్రతిభా పోటీల్లో ఫైజాబాద్ ఉన్నత పాఠశాలకు చెందిన నలుగురు విద్యార్థులు జిల్లాస్థాయి పోటీలకు ఎంపిక చేసినట్లు నోడల్ అధికారి, హెచ్ఎం విఠల్ తెలిపారు. జిల్లా స్థాయిలో ఎన్నికైన విద్యార్థులు పాటల పోటీలో కీర్తన, ఉపన్యాస పోటీలో హారిక, కవిత/ పద్య పోటీలో వైష్ణవి, చిత్రలేఖనంలో పవన్ ఎంపికయ్యారు. ఆయా కార్యక్రమాల్లో ఉపాధ్యాయులు మాట్లాడుతూ విద్యార్థులు ప్రతి విషయాన్ని శాస్త్రీయంగా ఆలోచించాలన్నారు. శాస్త్రీయ భావనలతో నూతన ఆవిష్కరణలు ఉద్భవిస్తాయని తెలిపారు. కార్యక్రమంలో హెచ్ఎంలు వేదశ్రీ, కృష్ణ, తారాసింగ్, హరిసింగ్, నాగరాజు ఉన్నారు.

పాఠశాలల్లో సైన్స్ పోటీలు

పాపన్నపేట ఉన్నత పాఠశాలలో మండల స్థాయి సైన్స్ పోటీలను శనివారం నిర్వహించినట్లు మండల నోడల్ అధికారి ప్రతాప్‌రెడ్డి తెలిపారు. చిత్రలేఖనం, కవితలు, పాటలు, ఉపన్యాస పోటీలు నిర్వహించారు. మొదటి స్థానాల్లో నలుగురు విద్యార్థులను జిల్లా స్థాయికి ఎంపిక చేశారు. చిత్రలేఖనంలో భార్గవి, కవితల పోటీల్లో వందన, పాటల పోటీల్లో రేచల్, ఉపన్యాస పోటీల్లో షాహీద్ ఆఫ్రిది ఎంపికయ్యారు. సోమవారం మెదక్‌లోని బాలికల ఉన్నత పాఠశాలలో జిల్లాస్థాయి పోటీలు ఉంటాయని ప్రతాప్ రెడ్డి తెలిపారు. కార్యక్రమంలో హెచ్ఎం మహేశ్వర్, ఉపాధ్యాయులు ప్రవీణ్ కుమార్, అశోక్, నాగరాజు, శశికుమార్ రెడ్డి, అశోక్ కుమార్, బెండల్ పద్మ, సాయికుమార్, రవీందర్‌రెడ్డి, నర్సింహులు, నరేందర్, తులసీరాం, ప్రసాద్, బాలరాజు పాల్గొన్నారు.

చిలిపిచెడ్ : విద్యార్థులకు బహుమతులు అందజేస్తున్న టీచర్లు



వెల్దుర్తి : మాసాయిపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో..

పాపన్నపేట : మండల స్థాయి విజేతలతో ఉపాధ్యాయులు

రేపు ఎమ్మార్పీఎస్ సదస్సు

మెదక్ మున్సిపాలిటీ, ఫిబ్రవరి 10 : ఏడుపాయల వనదుర్గామాత సన్నిధిలో సోమవారం ఎమ్మార్పీఎస్ జిల్లా సదస్సు నిర్వహిస్తున్నట్లు నేతలు సంజీవయ్య, లింగం, కృష్ణ శనివారం తెలిపారు. సదస్సుకు రాష్ట్ర అధ్యక్షుడు మేడి పాపయ్య, గౌరవాధ్యక్షుడు వెంకటయ్య, జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీనివాస్ హాజరుకానున్నట్లు తెలిపారు.

రేగోడ్‌లో స్పెషల్ డ్రైవ్

రేగోడ్, ఫిబ్రవరి 10 : మండలకేంద్రంలో శనివారం పారిశుధ్యంపై స్పెషల్ డ్రైవ్ నిర్వహించినట్లు పంచాయతీ కార్యదర్శి రమేశ్ తెలిపారు. పలు కాలనీల్లో జేసీబీ, ట్రాక్టర్ల సహాయంతో కూలిన ఇండ్లు, పాడుబడ్డ బావులు, ముళ్లకంచెలు తొలిగించామని, మురుగునీటి కాల్వలు శుభ్రం చేసినట్లు పేర్కొన్నారు. పీఏసీఎస్ డైరెక్టర్ నాగేందర్‌రావు కులకర్ణి, ఏఎన్ఎం సునీత, కమల్, కారోబార్ నందుకుమార్ పర్యవేక్షించారు.

పాతకక్షలతో చికెన్ సెంటర్ ధ్వంసం

రామాయంపేట, ఫిబ్రవరి 10: పాతకక్షలతో కొంతమంది వ్యక్తులు ఒక చికెన్ సెంటర్‌ను ధ్వంసం చేసిన ఘటన రామాయంపేట పోలీస్‌స్టేషన్ పరిధిలో శనివారం జరిగింది. పోలీసుల కథనం ప్రకారం.. పట్టణానికి చెందిన ఎండీ రఫీ కొంతకాలంగా డబ్బా ఏర్పాటు చేసుకుని అందులో చికెన్ సెంటర్ పెట్టి, దాన్ని నడుపుకొంటూ జీవిస్తున్నాడు. డబ్బా స్థలం విషయంలో కొన్నేండ్లుగా ఇరువర్గాలతో గొడవలు జరుగుతున్నాయి. శనివారం సంబంధిత వ్యక్తులు డబ్బా ఉన్న స్థలం తమదేనంటూ డబ్బాను ఖాళీ చేయాలన్నారు. డబ్బా స్థలం తనదేనని, తమ తాతల నుంచి ఇక్కడే నివసిస్తున్నామని తెలిపాడు. దీంతో సదరు వ్యక్తులు డబ్బాను కూల్చివేశారు. రఫీ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై రంజిత్ వివరించారు.

ఉరేసుకుని ఆత్మహత్య

చిన్నశంకరంపేట, ఫిబ్రవరి 10: ఆర్థిక ఇబ్బందులతో ఒకరు ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్పడిన ఘటన చిన్నశంకరం పోలీస్‌స్టేషన్ పరిధిలోని గవ్వలపల్లిలో శనివారం జరిగింది. పోలీసుల కథనం ప్రకారం.. గవ్వలపల్లి గ్రామానికి చెందిన రెడ్డి భిక్షపతి (35) అప్పులు చేసి గవ్వలపల్లి చౌరస్తాలో వాటర్ ప్లాంట్ ఏర్పాటుచేశాడు. వాటర్‌ప్లాంట్ సరిగ్గా నడవకపోవడంతో అప్పులు పెరిగిపోయాయి. దీంతో అప్పులు తీర్చలేక మనోవేదనకు గురై, వాటర్‌ప్లాంట్‌లో ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. మృతుడికి భార్య రాజమణి, కుమారుడు, కూతురు ఉన్నారు. మృతుడి భార్య ఫిర్యాదు మేరకు చిన్నశంకరంపేట ఎస్సై నారాయణ కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

మోదీ ప్రభుత్వంలో పెరిగిన నిరుద్యోగం

■ సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు నాగరాజు, కార్యదర్శి బస్వరాజు

మెదక్ మున్సిపాలిటీ/ నర్సాపూర్, ఫిబ్రవరి 10: ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా దేశవ్యాప్తంగా కార్మిక సంఘాలు, కిసాన్ మోర్చా సంఘాల ఆధ్వర్యంలో ఈ నెల 16న సమ్మెను జయప్రదం చేయాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి బస్వరాజు పిలుపునిచ్చారు. శనివారం జిల్లా కేంద్రంలోని సీఐటీయూ కార్యాలయంలో వ్యవసాయ సంఘం జిల్లా కార్యదర్శి మల్లేశం, నాయకులు సత్యం, నరేందర్‌తో కలిసి వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరించారు.

నర్సాపూర్‌లో మాట్లాడుతున్న సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు నాగరాజు

16న సమ్మెను జయప్రదం చేయాలి

మోదీ ప్రభుత్వం వచ్చిన తర్వాత దేశంలో నిరుద్యోగం పెరిగిందని, పెట్టుబడుదారుల సంపద అధికంగా పెరుగుతున్నదని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు నాగరాజు ఆరోపించారు. నర్సాపూర్‌లోని సీఐటీయూ కార్యాలయంలో ఆయన మాట్లాడారు. బీజేపీలో అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజా, కార్మిక వ్యతిరేక విధానాలు అవలంభిస్తూ పెట్టుబడిదారులకు జాతీయ సంపద అప్పగిస్తున్నదన్నారు. అనేక పోరాటాలు చేసి సాధించుకున్న కార్మిక చట్టాలను కాలరాస్తూ లేబర్ కోడ్ తీసుకురావడం సిగ్గుచేటన్నారు. ఈ నెల 16న నిర్వహించే సమ్మెను జయప్రదం చేయాలన్నారు.

ఘనంగా ఎల్లమ్మ, మల్లన్న జాతరలు

ఎల్లమ్మ అమ్మవారిని దర్శించుకుంటున్న దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్‌రెడ్డి

■ కర్నాల్‌పల్లిలో రేణుకా ఎల్లమ్మ, కల్యాణ మహోత్సవాలు

చేగుంట, ఫిబ్రవరి 10 : మండలంలోని కర్నాల్‌పల్లి గ్రామంలో గొడసంఘం, ఆలయ కమిటీ ఆధ్వర్యంలో రేణుకా ఎల్లమ్మ జాతర కొనసాగుతున్నది. ఐదో రోజు అమ్మవారికి నాగవెళ్లి, సత్యాన బోనం తీశారు. అమ్మవారికి ప్రత్యేకంగా అలంకరించి పూజలు చేశారు. భక్తులకు ఆలయ కమిటీ సభ్యుడు, వెంకట రెడ్డి ఫంక్షన్ హాల్ నిర్వాహకుడు ముత్యంరెడ్డి అన్నదానం చేశారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ జనగామ రాములుగౌడ్, వైస్ చైర్మన్ ప్రవీణ్‌గౌడ్, గౌడ సంఘం నాయకులు అంజగౌడ్, ఎల్లాగౌడ్, యాదగౌడ్, బాల్‌రాజ్ గౌడ్, కిషన్‌గౌడ్, మల్లేశ్‌గౌడ్, సిద్ధిరాములు గౌడ్, వెంకట్‌గౌడ్, రాజుగౌడ్ పాల్గొన్నారు.

ఎల్లమ్మను దర్శించుకున్న దుబ్బాక ఎమ్మెల్యే ప్రభాకర్‌రెడ్డి

కర్నాల్‌పల్లి రేణుకాఎల్లమ్మను దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్‌రెడ్డి శనివారం ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ కమిటీ చైర్మన్ రాములుగౌడ్, కమిటీ సభ్యులు ఎమ్మెల్యేకు ఘన స్వాగతం పలికారు. పూజల అనంతరం చైర్మన్, ఎమ్మెల్యేను ఘనంగా సత్కరించారు.



చేగుంట : కర్నాల్‌పల్లిలో ఎల్లమ్మ ఆలయం వద్ద నాగవెళ్లి నిర్వహిస్తున్న ఆలయ కమిటీ సభ్యులు

నేటినుంచి కొయ్యగుట్టపై ఉత్సవాలు

మెదక్ రూరల్, ఫిబ్రవరి 10 : కోరిన కోరికలు తీర్చే కోరమీసాల కొయ్యగుట్ట మల్లికార్జున స్వామి కల్యాణం నేటినుంచి మంగళవారం (మూడు రోజులు) వరకు నిర్వహించనున్నట్లు ఆలయ అర్చకులు తెలిపారు. ఆదివారం దిష్టికుంభం, ఆలయ సంప్రోక్షణ, అఖండ జ్యోతి ప్రజ్వలన, బ్రహ్మకలశ స్థాపన, గణపతి పూజ, నవగ్రహ పూజ, గంగాయము నాసరస్వతీ నదుల జలాలతో ఏకాదశ రుద్ర భిషేకాలు, సహస్ర బిల్వార్చన, మల్లికార్జున స్వామి కల్యాణం, అనంతరం అన్నదానం ఉంటుంది. బండ్లు తిరుగుట, మల్లన్న స్వామి ఒగ్గుకథ, సోమవారం రుద్రభిషేకం, సహస్ర బిల్వార్చన, శివజప యజ్ఞం, మహానివేదన, తీర ప్రసాదం, అగ్నిగుండం, బోనాలు, మంగళవారం ఎల్లమ్మ బోనాలు ఉంటాయి.

నేటి నుంచి వేంకటేశ్వరస్వామి ఉత్సవాలు

రామాయంపేట, ఫిబ్రవరి 10: నేటి నుంచి రామాయంపేటలో వేంకటేశ్వర ఆలయ వార్షికోత్సవాలు నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. మంగళవారం హోమం, బలిహరణ, ఆరగింపు, బుధవారం వేంకటేశ్వరస్వామి కల్యాణం ఉంటుందని తెలిపారు. గురువారం నిత్య హోమం, మహా పూర్ణాహుతి, శతఘట అభిషేకం, చక్రస్నానం, ఆరగింపు, దాతలకు సన్మానం చేస్తామని ఆలయ కమిటీ తెలిపింది.

చేగుంట : కర్నాల్‌పల్లిలో రేణుక ఎల్లమ్మకు బోనాలు సమర్పిస్తున్న భక్తులు

ఏడుపాయల అభివృద్ధికి

చొరవ చూపాలి

■ సీఎంకు ఎమ్మెల్యే వినతి



సీఎంకు వినతిపత్రం అందజేస్తున్న ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్‌రావు

మెదక్ మున్సిపాలిటీ, ఫిబ్రవరి 10: ఏడుపాయల వనదుర్గా భవానీ మాత దేవస్థాన అభివృద్ధి, సుందరీకరణకు చొరవ చూపాలని ఎమ్మెల్యే రోహిత్‌రావు సీఎంను కోరారు. శనివారం శాసనసభలో ఓటాన్ అకౌంట్ బడ్జెట్ అనంతరం సీఎంను కలిసి విజ్ఞప్తి చేసినట్లు ప్రకటనలో తెలిపారు. మహాశివరాత్రిని పురస్కరించుకుని ఏడుపాయలకు లక్షలాది మంది భక్తులు వస్తుంటారని, వారికి మౌలిక వసతులు కల్పించేందుకు నిధులు కేటాయించాలని కోరినట్లు పేర్కొన్నారు. ఇందుకు సీఎం సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు.

'డైట్ పేజ్- 3'

ధ్రువపత్రాల పరిశీలన

మెదక్ మున్సిపాలిటీ/మెదక్ అర్బన్, ఫిబ్రవరి 10 : డైట్‌లో మొదటి, రెండో దశలో సీట్లు పొందలేని విద్యార్థులు 3వ పేజ్‌లో సీటు పొందడానికి ప్రభుత్వం అవకాశం కల్పించిందని డైట్ ప్రిన్సిపాల్ రమేశ్‌బాబు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. అనివార్య కారణాలతో గతంలో నిర్వహించిన ధ్రువపత్రాల పరిశీలనకు రాని వారు తమ ధ్రువపత్రాల పరిశీలనకు ఈనెల 14న హవేళీఘనపూర్‌లోని జిల్లా విద్యా శిక్షణా సంస్థకు రావాలని విజ్ఞప్తి చేశారు. 15 నుంచి 17వ తేదీ వరకు వెబ్‌ఆప్షన్ పెట్టుకోవాలన్నారు. 22న సీట్లు కేటాయించనున్నట్లు పేర్కొన్నారు. సీటు పొందినవారు 23 నుంచి 26వ తేదీ వరకు అలాట్‌మెంట్ లెటర్ డౌన్‌లోడ్ చేసుకుని, ఈ నెల 28 వరకు కేటాయించిన కళాశాలలో ప్రవేశాలు పొందాలని సూచించారు.

'గృహజ్యోతి' సేకరణ

రామాయంపేట, ఫిబ్రవరి 10 : గృహజ్యోతి పథకాన్ని ఆన్‌లైన్ చేసుకోవాలని విద్యుత్‌శాఖ జూనియర్ అకౌంట్ ఆఫీసర్ మధుసూదన్‌రెడ్డి, విద్యుత్ లైన్‌మెన్ పంబాల శ్రీనివాస్ తెలిపారు. శనివారం రామాయంపేటలోని కేసీఆర్ కాలనీలో ఆధార్, రేషన్, సెల్‌నంబర్, ఇతర సర్టిఫికెట్లతో ఆన్‌లైన్ చేశారు.

కరాటే బెల్ట్ ఎగ్జామ్స్

కొల్చారం, ఫిబ్రవరి 10: మండలంలోని రంగంపేట జడ్పీహెచ్ఎస్‌లో కరాటే బెల్ట్ ఎగ్జామ్‌ను శనివారం నిర్వహించినట్లు కరాటే మాస్టర్ మల్లేశం తెలిపారు. అబ్జర్వర్లుగా దినకర్, గణేశ్, భోపాల్ వ్యవహరించారు. చీఫ్ ఎగ్జామినర్‌గా మాస్టర్ నగేశ్ హాజరయ్యారు. పోటీల్లో 100 మంది విద్యార్థులు పాల్గొన్నారు. కార్యక్రమంలో జిల్లా యువజన క్రీడాధికారి నాగరాజు, పీఈటీ శ్రీధర్‌రెడ్డి, టీచర్లు ప్రమీల, భాగ్యలక్ష్మి, అరుణ, శ్రీలం, ఉమామహేశ్వరి పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో

ఇద్దరికి తీవ్రగాయాలు

రామాయంపేట, ఫిబ్రవరి 10: రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి తీవ్ర గాయాలైన ఘటన లక్ష్మాపూర్ చెరువు కట్టవద్ద శనివారం రాత్రి జరిగింది. నార్సింగి మండలం జప్తిశివునూరుకు చెందిన బొబ్బల కృష్ణ, మ్యాకల నర్సింహులు రామాయంపేట మండలం పర్వతాపూర్‌కు బైక్‌పై వెళ్లి, తిరిగి గ్రామానికి వస్తున్నారు. మార్గమధ్యలో లక్ష్మాపూర్ చెరువు కట్టవద్ద ఎదురుగా వస్తున్న ట్రాక్టర్ ఢీకొట్టింది. ప్రమాదంలో కృష్ణ, నర్సింహులు గాయపడగా, మెదక్ ఏరియా దవాఖానకు తరలించారు. కృష్ణ పరిస్థితి విషమంగా ఉండడంతో గాంధీ దవాఖానకు తరలించారు. ఈ మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై రంజిత్ తెలిపారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

మద్యం (అల్కహాల్) మాన్పించబడును

★ త్రాగుడు (అల్కహాల్) & సిగరెట్, గుట్కా మానండి, మాన్పించండి. త్రాగేవారికి తెలియకుండా ఆయుర్వేద మందుతో మాన్పించవచ్చు. సైడ్ ఎఫెక్ట్స్ లేవు. కేంద్రీయ ఆయుర్వేద. ఫోన్: 9652899899. NT-319957-All

COMMERCIAL FOR SALE

★ సికింద్రాబాద్, S.D. రోడ్, స్వప్నలోక్-సూర్యకిరణ్ కాంప్లెక్స్, 500 Sft., ఆఫీస్/గోడౌన్, 5వ అంతస్తు, సప